మున్నూరుకాపు కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయాలి

● ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్యపటేల్



హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్యపటేల్

హుజూర్‌నగర్, జూన్ 12 : మున్నూరు కాపు కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్యపటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హుజూర్‌నగర్‌లో మున్నూరు కాపుల రాజకీయ చైతన్య యాత్రల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. మున్నూరు కాపులు రాజ్యాధికారం దిశగా అడుగుల వేయాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కోలా నాగేశ్వర్‌రావు, ధనుంజయ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సైదయ్య పాల్గొన్నారు.

పాఠశాలలో ఒకే విద్యార్థి.. ఒక్కరే ఉపాధ్యాయుడు

పుప్పాలగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థితో ఉపాధ్యాయుడు

ఆత్మకూర్.ఎస్, జూన్ 12 : మండలంలోని పుప్పాలగూడ ప్రాథమిక పాఠశాలలో ఒకే విద్యార్థిని ఉన్నాడు. గతంలో ఇద్దరు విద్యార్థులు ఉండగా ఈ విద్యా సంవత్సరం ఒక విద్యార్థిని 6వ తరగతికి మరో పాఠశాలకు వెళ్లింది. దాంతో ప్రస్తుతం ఇక్కడ ఒకే విద్యార్థి, ఒక్కడే ఉపాధ్యాయుడు ఉన్నారు. అలాగే కానీగూడెం ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు విద్యార్థులు ఉండగా ఈ ఏడాది నలుగురు విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు బుధవారం పాఠశాలకు హాజరయ్యారు.

సాగర్ సిమెంట్స్ పరిశ్రమ యాజమాన్యం అందజేసిన వాటర్ ట్యాంకర్లు, ట్రక్కుతో మఠంపల్లి గ్రామస్తులు

మఠంపల్లి పంచాయతీకి వాటర్ ట్యాంకర్లు అందజేత

మఠంపల్లి, జూన్ 12 : మఠంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయానికి బుధవారం మండల కేంద్రంలోని సాగర్ సిమెంట్స్ యాజమాన్యం సుమారు రూ.6 లక్షల విలువ గల రెండు వాటర్ ట్యాంకర్లు, డంపింగ్ ట్రాక్టర్ ట్రక్కును అందజేసింది. కార్యక్రమంలో ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, ఏపీఎం సౌజన్య, ఎంపీటీసీ ప్రభుదాసు, ఆదూరి కిశోర్‌రెడ్డి, వల్లపుదాసు హనుమంతు, మహేశ్, మత్స్యశాఖ అధ్యక్షుడు తవిడబోయిన నాగేశ్వర్‌రావు, చింతల గురవయ్య, కొత్తపల్లి శౌరి, కర్నె వెంకటేశ్వర్లు, కొత్తపల్లి కృపానందం, ఎస్‌కె.జానిబాషా, తాటికొండ పాపిరెడ్డి, రాయలు పాల్గొన్నారు.

క్రికెట్ క్లబ్ టోర్నమెంట్‌లో సూర్యాపేట క్రీడాకారుల విజయం

అవార్డులు గెలుచుకున్న ఎస్‌వీ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు

బొడ్రాయిబజార్, జూన్ 12 : ఈ నెల 5 నుంచి 12వ రకు హైదరాబాద్ ఫైన్ కాబ్ మైదానంలో జరిగిన తెలంగాణ మొదటి క్రికెట్ క్లబ్ టోర్నమెంట్‌లో సూర్యాపేటకు చెందిన ఎస్‌వీ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు విజయం సాధించారు. బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా సాయి ప్రణవ్, వినిత్, సోహెల్ బాబా, బెస్ట్ బౌలర్‌గా హర్షవర్ధన్, అహిల్ పాల్ మొత్తం ఆరు అవార్డులను గెలుచుకున్నారు. క్రీడాకారులను కోచ్ వి.సుధాకర్ బుధవారం అభినందించారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

● లయన్స్ క్లబ్ నేరేడుచర్ల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, జూన్ 12 : బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రపంచ బాల కార్మికుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా నేరేడుచర్లలో ఫ్లకార్డుల ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, పూర్వ అధ్యక్షుడు సుంకర క్రాంతికుమార్, క్లబ్ సభ్యులు ఎస్‌కె యూసఫ్, ఉప్పాల లక్ష్మారెడ్డి, సైదిరెడ్డి, చిత్రం విశ్వనాథ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు

పెన్‌పహాడ్, జూన్ 12 : మండలంలోని అనాజీపురం ఆదర్శ పాఠశాల, కళాశాలలో గంటల వారిగా సబ్జెక్ట్‌లను బోధించడానికి అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్‌ఓ ప్రమీల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణితం, ఇంగ్లీష్, సబ్జెక్ట్‌లు గంటల వారిగా బోధించడానికి డిగ్రీ ఇంగ్లీష్ మీడియం, బీఈడీ, టెట్ అర్హత కలిగిన వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఈ నెల 15న హాజరు కావాలని పేర్కొన్నారు.

వాహనాల వేలం

సూర్యాపేట సిటీ, జూన్ 12 : సూర్యాపేట ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 18 వాహనాలకు బుధవారం జిల్లా ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారి లక్ష్మణ్‌నాయక్ సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించారు. ప్రభుత్వ అప్‌సెట్ విలువ రూ.4,30,000 నిర్ణయించారు. వాహనాలకు పాడిన వేలంతో పాటు అదనంగా జీఎస్టీ 18 శాతంతో కలిపి మొత్తం రూ.7,15,670 ఆదాయం సమకూరినట్లు ఎక్సైజ్ ప్రొహిబిషనరీ సీఐ మల్లయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు శోభారాణి, సురేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

● మహిళా జెండర్ కమిటీ సభ్యుల వినతి

ఆత్మకూర్.ఎస్, జూన్ 12 : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ బుధవారం మహిళా జెండర్ కమిటీ సభ్యులు, బాలల హక్కుల పరిరక్షణ వేదిక సభ్యుల ఆధ్వర్యంలో తాసీల్దార్ వినోద్‌కుమార్, ఎంపీడీఓ హసింకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పర్వతం నాగమణి, ముల్కలపల్లి వెంకటమ్మ, బొడ్డు సైదమ్మ, మల్లయ్య, ఝాన్సీ, ఎంవీఎఫ్ మండల ఇన్‌చార్జి లలిత, ఆర్గనైజర్ నాయన సైదులు, జయలలిత, మంజుల పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సమస్యలు తలెత్తకుండా మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి.ధనుంజయనాయుడు అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో ఫీజులను నియంత్రించాలని పేర్కొన్నారు.

రైతు భరోసా విడుదల చేయాలి

● బీజేపీ కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి

నేరేడుచర్ల, జూన్ 12 : ఎన్నికల ముందు ఇచ్చిన మాట మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ప్రతి ఎకరానికి రూ.15 వేలు అందించాలని బీజేపీ కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు తాళ్ల నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు భరోసాతో పాటు రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు అందించాలన్నారు. మార్కెట్‌లోకి నకిలీ విత్తనాలు రాకుండా అధికారులు చర్యలు తీసుకుని రైతులకు అండగా నిలువాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

● ఎమ్మెల్యే మందుల సామేల్ ● పండుగ వాతావరణంలో పాఠశాలల పునఃప్రారంభం



తుంగతుర్తి : అన్నారం గ్రామం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి, జూన్ 12 : గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, చదువుతోనే నాగరికత.. నాగరికతతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండలంలోని అన్నారం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు ఆహ్లాదకర వాతావరణం, సకల సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రహరి నిర్మాణానికి అంచనా వేస్తే నిధులు మంజూరు చేస్తానని, 10 జీపీఏ సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రతి వ్యక్తి ప్రభుత్వ పాఠశాలలకు ఒక విద్యార్థిని పంపే బాధ్యత తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీఈఓ అశోక్, డీఆర్‌డీఏ పీడీ బసవరాజ్, ఎంఈఓ బోయిన లింగయ్య, అమ్మబడి కమిటీ చైర్మన్ దొంగరి గోవర్ధన్, ఓరుగంటి సత్యనారాయణ, ప్రవీణ్‌రెడ్డి, నల్లు రామచంద్రారెడ్డి, సుజన్‌కుమార్, రాంబాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి : కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

మునగాల : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోనే మొదటగా ఏకరూప దుస్తులు తయారీ చేసిన జిల్లా సూర్యాపేట అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా ఇప్పటి వరకు జిల్లాలో 536 పాఠశాలలకు గాను 300 పాఠశాలల్లో పనులు పూర్తి కాగా 236 పాఠశాలల్లో పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల ద్వారా జిల్లాలో 53,458 జతల ఏకరూప దుస్తులు తయారు చేయడం జరిగిందని వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ శిరీష, ఎంపీపీ ఎలకబిందు, జడ్పీటీసీ దేశిరెడ్డి జ్యోతి, ఎంపీటీసీలు కాసర్ల కల్పన, ఉప్పల రజిత, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుజ్జి పాపయ్య, ఎంఈఓ సలీం షరీఫ్, హెచ్ఎం సీతారామరాజు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరీ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి : అదనపు కలెక్టర్ ప్రియాంక

మోతె : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని అదనపు కలెక్టర్ ప్రియాంక అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అదనపు తరగతి గదులు, మంచినీటి సౌకర్యం, వంట గదులు, రుచికరమైన ఉచిత మధ్యాహ్న భోజనం, మూత్రశాలలు, డిజిటల్ బోధన, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్స్ వంటి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. స్థానిక జడ్పీహెచ్ఎస్ నామవరం పాఠశాలలో విద్యా సంవత్సర ప్రారంభ కార్యక్రమంలో నిర్వహించిన ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్, నోటుబుక్‌ల పంపిణీలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం బీఎల్ఎన్ చారి, జడ్పీటీసీ పుల్లారావు, ఎంపీటీసీ దైద పున్నమ్మ, మండల స్పెషల్ ఆఫీసర్ సీతారాములు, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్‌కుమార్, ఎంఆర్ఓ, సంఘ మిత్ర, ఎంపీడీఓ హరిసింగ్, ఎంఈఓ గోపాల్‌రావు, లచ్చిమళ్ల రాజు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం జనార్దన్, పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్ : కందగట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ అందజేస్తున్న జడ్పీ సీఈఓ అప్పారావు

మోతె : అమ్మ ఆదర్శ పాఠశాలలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలి

● జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు

జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు యూనిఫామ్ అందజేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జా దీపికాయుగందర్‌రావు

తుంగతుర్తి, జూన్ 12 : గ్రామాల్లోని సమస్యలను అధికారులు గుర్తించి పరిష్కరించాలని జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు అందజేశారు. ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా సంబంధిత కార్యదర్శులు పర్యవేక్షణ చేసి పరిష్కరించాలన్నారు. గొట్టిపర్తి, వెంపటి, రావులపల్లి గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలన్నారు. సర్వసభ్య సమావేశానికి రాని అధికారుల పేర్లను తెలుపాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ శేషు భీమ్‌సింగ్‌నాయక్, డీఈఓ అశోక్, ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్, ఏంఈఓ బోయిన లింగయ్య, వైస్ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, కేతిరెడ్డి లతారెడ్డి, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్ : మండలంలోని కందగట్ల గ్రామంలో జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జడ్పీ సీఈఓ అప్పారావు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్ అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగేశ్వరశర్మ, తాసీల్దార్ వినోద్‌కుమార్, ఎంపీడీఓ హసిం, విద్యాధికారి దారాసింగ్, హెచ్ఎం రామాంజనేయులు, ఏపీఎం మంజుల, పంచాయతీ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మమ్మ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతున్నదని హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా హుజూర్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతోమంది విద్యార్థులు సమాజంలో గొప్పస్థాయిలో ఉన్నారని, ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువులో రాణించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ సైదానాయక్ , మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్ ఫణి పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : సోలిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రవీందర్‌రెడ్డి

హుజూర్‌నగర్ : ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ అందజేస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు

నాగారం : ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ అందజేస్తున్న వైస్ ఎంపీపీ మణిమాల

మేళ్లచెర్వు : రామాపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కొట్టె పద్మాసైదేశ్వర్‌రావు

నడిగూడెం : జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ జ్యోతీమధుబాబు

కోదాడ రూరల్ : గుడిబండ ఉన్నత పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రాణి, జడ్పీటీసీ కృష్ణకుమారి

చిలుకూరు : జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ ప్రశాంతి, జడ్పీటీసీ శిరీషా

అర్వపల్లి : విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ అందజేస్తున్న ఎంపీపీ రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్

చివ్వెంల : చివ్వెంల జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేస్తున్న ప్రత్యేక అధికారి జగదీశ్వర్

నేరేడుచర్ల :జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ నర్సయ్య, ఎంఈఓ చత్రునాయక్, తాసీల్దార్ సైదులు

తిరుమలగిరి : జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న ఎంఈఓ శాంతయ్య

పెన్‌పహాడ్ : ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న జడ్పీటీసీ అనిత

హుజూర్‌నగర్ రూరల్ : అమరవరంలో విద్యార్థులకు యూనిఫామ్ అందజేస్తున్న జడ్పీటీసీ సైదిరెడ్డి

మద్దిరాల : జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందజేస్తున్న ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, తాసీల్దార్ అమీన్‌సింగ్

సూర్యాపేట పట్టణం ఏరియా హాస్పిటల్ అంగన్‌వాడీ సెంటర్ ఆధ్వర్యంలో బడిబాట నిర్వహిస్తున్న నిర్వాహకులు

సీనియర్లు జూనియర్లకు ఆదర్శంగా ఉండాలి

● కోదాడ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ సత్యనారాయణ

కోదాడ టౌన్, జూన్ 12 : సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని కోదాడ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. బుధవారం కళాశాలలో బీటెక్ ఎలక్ట్రికల్ థర్డ్ ఇయర్ విద్యార్థులకు సెకండియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. జూనియర్ విద్యార్థులకు విద్యా సంబంధ, ఉద్యోగ అవకాశాల్లో సీనియర్లు సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ గాంధీ, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ నాగార్జునరావు, ఏఓ కృష్ణారావు, హెచ్ఓడీలు, ఎజాజ్, శివాజీ, రామకృష్ణ, నాగన్న, ప్రత్యూష, శివప్రసాద్ పాల్గొన్నారు.



వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న విద్యార్థినులు